నేడు తాగునీటి సరఫరాలో అంతరాయం

మంచిర్యాలటౌన్, జనవరి 30 : పైపు లైన్ల సాధారణ మరమ్మతుల కారణంగా ఈ నెల 31న మంచిర్యాల పట్టణంలోని 36 వార్డుల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తెలిపారు. పట్టణ ప్రజలు ఇందుకు సహకరించాలని కోరారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి నీటి సరఫరా యధావిధిగా ఉంటుందని తెలిపారు.

పాఠ్య పుస్తకాల కొనుగోలు కోసం దరఖాస్తుల స్వీకరణ

మంచిర్యాల అర్బన్, జనవరి 30 : జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల(మహిళలు)లో పాఠ్యపుస్తకాల కొనుగోలు కోసం డీలర్లు, వ్యక్తుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ జిల్లా సమన్వయకర్త ఒక ప్రకటనలో తెలిపారు. ధరావత్ రుసుం రూ. 50 వేలు (ఎస్సీ, ఎస్టీలకు 40 శాతం రాయితీ)గా నిర్ణయించడం జరిగిందని, ఆసక్తి గల వారు రూ.వెయ్యి ప్రిన్సిపాల్, టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జేసీ(బాలురు) జైపూర్ పేరిట డీడీ రూపంలో ఎస్‌బీఐ ద్వారా మాత్రమే చెల్లించి దరఖాస్తు ఫారం పొందాలని, ఈ నెల 31 నుంచి ఫిబ్రవరి 7ర వరకు జైపూర్ టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్‌జేసీ(బాలుర) ప్రిన్సిపాల్ కార్యాలయంలో ఫారం పొందవచ్చన్నారు. ఫిబ్రవరి 8న సాయంత్రం 4 గంటలకు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని, 9న ఉదయం 11గంటలకు కలెక్టరేట్ లో కొనుగోలు కమిటీ సమక్షంలో ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి రాక

నస్పూర్,జనవరి 30 : ఫోటో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం 2024 లో మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలకు ఓటరు జాబితా పరిశీలకులు ప్రభుత్వ సంస్థలు, శాఖల ప్రత్యేక కార్యదర్శి భారతీ లక్పతినాయక్ ఫిబ్రవరి 1న నిర్మల్ జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయానికి రానున్నారని కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు. సమావేశానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు హాజరవుతారని తెలిపారు. జిల్లా శాఖల అధికారులు ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now
★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319428-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

సమాచార వారధిగా గ్రంథాలయాలు

• అదనపు కలెక్టర్ రాహుల్

దండేపల్లి, జనవరి 30 : ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినప్పటికీ గ్రంథాలయాల ద్వారా అందే సమాచారానికి మించినది లేదని అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. దండేపల్లి మండల కేంద్రంలో జీపీ కార్యాలయం పక్కన మంగళవారం స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రంథాలయ నిర్మాణానికి భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల జీవన వికాసం, సామాజిక పురోగతికి గ్రంథాలయాలు సోపానాలుగా నిలుస్తున్నాయన్నారు. గ్రంథాలయ స్థల సేకరణ పూర్తయితే త్వరగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేశ్, సర్పంచ్ భూక్యా చంద్రకళ, జీపీ కార్యదర్శి శ్రీలత, గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ చీర్ల వెంకటేశ్వర్లు, నటరత్న యువజన సంఘం అధ్యక్షుడు బొమ్మెన మహేశ్, తదితరులున్నారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, జనవరి 30 : పట్టణంలోని లైబ్రరీని అదనపు కలెక్టర్ రాహుల్ సందర్శించారు. పోటీ పరీక్షలఅభ్యర్థులకు మెటీరియల్ అందుబాటులో ఉంచాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ రాఘవేందర్‌రావు, గ్రంథాలయ అధికారులు ఉన్నారు.

దండేపల్లి : లైబ్రరీ ఏర్పాటు కోసం భూమిని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

దివ్యాంగులతో మర్యాదపూర్వకంగా మెదలాలి

• ఎన్ఐఈపీఐడీ కో ఆర్డినేటర్ లకన్‌బాబు

మంచిర్యాల అర్బన్, జనవరి 30 : దివ్యాంగులతో అందరూ మర్యాదపూర్వకంగా మెదలాలని ఎన్ఐఈపీఐడీ కో ఆర్డినేటర్ ఎస్ లకన్ బాబు అన్నారు. సికింద్రాబాద్‌లోని కేంద్ర ప్రభుత్వ జాతీయ మేధో వైకల్య దివ్యాంగుల సాధికారిత సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం మెప్మా కార్యాలయంలో జిల్లాలోని అంగన్‌వాడీ, ఆశ, ఎస్ఎస్ఏ ఐఈఆర్టీలకు దివ్యాంగుల ఎర్లీ ఇంటర్వేన్షన్ అండ్ రిహాబిలిటేషన్ సర్వీసెస్‌పై ఒక రోజు అవగాహన కల్పించారు. దివ్యాంగులు కూడా అందిరిలాగే జీవించే హక్కును కలిగి ఉంటారన్నారు. అనంతరం దివ్యాంగుల జననానికి గల కారణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, దివ్యాంగుల చట్టాలు, ప్రభుత్వ పరంగా కల్పించే సౌకర్యాలు, వారికి అందించాల్సిన చేయూత తదితరాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ సెక్టోరియల్ అధికారి చౌదరి, సత్యనారాయణ మూర్తి, అంగన్ వాడీ సీడీపీవో విజయలక్ష్మి, వంద మంది వరకు అంగన్ వాడీ, ఆశ, ఎస్ఎస్ఏ ఐఈఆర్‌టీలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎన్ఐఈపీఐడీ కో ఆర్డినేటర్ లకన్ బాబు

భవిత కేంద్రంలో వైద్య పరీక్షలు

దండేపల్లి, జనవరి30: దండేపల్లిలోని భవిత కేంద్రంలో మంగళవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సెరిబ్రల్ పాల్సీ, ఆర్థోపెడిక్ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ జ్యోతి, ఐఈఆర్పీ వెంకటేశ్వర్‌రావు, హెచ్ఎం అక్కల మల్లేశం, ఆయాలు, తదితరులున్నారు.

అంతిమయాత్ర వాహనాలను అందుబాటులోకి తేవాలి

మంచిర్యాలటౌన్, జనవరి 30 : బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు సూచన మేరకు పట్టణ ప్రగతినిధులు వెచ్చించి ముస్లిం, క్రిస్టియన్ మతాల వారు మృతిచెందిన సందర్భంలో అంతిమయాత్ర కోసం రూ. 44లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన ఆఖరీ సఫర్, లాస్ట్ జర్నీ వాహనాలను వెంటనే అందుబాటులోకి తేవాలని మంగళవారం 18వ వార్డు కౌన్సిలర్ హఫీజా బేగం, బీఆర్ఎస్ నాయకులు తాజుద్దీన్, వదూద్ మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయ మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే బాబా, మహ్మద్ రఫీ, షరీఫ్, బిలాల్, షాహిర్, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న కౌన్సిలర్, నాయకులు

వార్డు సభ్యుల నిరసన

తాండూర్, జనవరి 30 : తాండూరు గ్రామపంచాయతీ సాధారణ సమావేశంలో భాగంగా మంగళవారం ఇన్‌చార్జి సర్పంచ్ పూదరి నవీన్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీకి చెందిన 14 మంది వార్డు సభ్యులు పాల్గొన్నారు. వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండా గ్రామపంచాయతీ నుంచి పలు నిధులు దుర్వినియోగం జరిగాయని వాటిపై సభ్యులు సర్పంచ్, సెక్రటరీని వివరణ కోరగా సర్పంచ్ ఎలాంటి సమాధానం ఇవ్వకుండా వెళ్లిపోయారని వార్డు సభ్యులు పేర్కొన్నారు. వార్డు సభ్యుల తీర్మానం లేకుండానే సర్పంచ్ నవీన్, సెక్రటరీ తపాస్ కుమార్ ఇష్ట రాజ్యాంగ బిల్లులు పెట్టి తీసుకున్నారని ఆరోపించారు. దీనికి నిరసనగా గ్రామపంచాయతీ కార్యాలయం ముందు కూర్చుని నిరసన తెలిపారు. వార్డు సభ్యులు కేశెట్టి తిరుపతి, పెద్దబోయిన రాజేశం, సిద్ధం స్వాతి, కొండు స్వరూప, ఉప్పుట్ల సుజాత, తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న వార్డు సభ్యులు

నెగ్గిన అవిశ్వాసం

• నేడు పొనకల్ పీఏసీఎస్ చైర్మన్ ఎన్నిక

జన్నారం, జనవరి 30 : మండల కేంద్రంలోని పొనకల్ పీఏసీఎస్ చైర్మన్ శీలం రమేశ్‌పై డైరెక్లర్లు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. ఈ నెల 8న చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని 10 మంది డైరెక్టర్లు రాష్ట్ర కో ఆపరేట్ కమిషన్‌కు నోటీసు ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జి డీసీవో నర్సయ్య సమక్షంలో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టగా 10 మంది డైరెక్టర్లు ప్రస్తుత చైర్మన్‌కు వ్యతిరేకంగా చేతులు లేపడంతో అవిశ్వాసం నెగ్గింది. బుధవారం చైర్మన్‌ను ఎన్నుకోనున్నట్లు డీసీవో నర్సయ్య తెలిపారు.

జంతువుల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలి

• హాజీపూర్ పశువైద్యాధికారి సరిత

హాజీపూర్, జనవరి 30 : జంతువుల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని మండల పశువైద్యాధికారి సరిత అన్నారు. మంగళవారం ముల్కల్ల గ్రామంలోని పశు వైద్యశాల ఆవరణలో నిర్వహించిన జంతు సంరక్షణ పక్షోత్సవాలు కార్యక్రమంలో మాట్లాడుతూ జంతువులను సంరక్షించేందుకు కృషి చేయాలన్నారు. జంతువు అక్రమ రవాణాకు పాల్పడితే శిక్షార్హులన్నారు. తెలంగాణ రాష్ట్ర గోవధ నిషేధ చట్టాన్ని ఉల్లంఘిస్తే శిక్ష తప్పదన్నారు. జంతు సంక్షేమ శాఖ కమిటీలను ఏర్పాటు చేసుకొని వాటిని సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్యురాలు శాంతి రేఖ, ఎల్ఎస్ఏ అగ్నివేశ్, వీఏ స్వప్న, రైతులు పాల్గొన్నారు.

దండేపల్లి : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ధన్‌రాజ్

దండేపల్లిలో..

దండేపల్లి, జనవరి30 : దండేపల్లి మండల కేంద్రంలో మంగళవారం జంతు సంరక్షణ పక్షోత్సవాలు నిర్వహించారు. మండల పశువైద్యాధికారి ధన్‌రాజ్ మాట్లాడుతూ వన్య ప్రాణులతో సహజ పర్యావరణాన్ని రక్షించడం, జీవులపై కరుణ, దయ ప్రతి పౌరుడూ కలిగి ఉండాలన్నారు. కుక్కలకు రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో జంతు సంరక్షణ పక్షోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శంకర్‌గౌడ్, ఉపాధ్యాయులు, పశువైద్య సిబ్బంది ఉన్నారు.

హాజీపూర్ : కుక్క పిల్లకు టీకా వేస్తున్న పశువైద్యురాలు సరిత

టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడిగా గోపాల్

ఎన్నికైన కార్యవర్గంతో సంద అశోక్, జిల్లా అధ్యక్షుడు శ్రీహరి, ఉద్యోగులు

హాజీపూర్, జనవరి 30 : టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షుడిగా నాగుల గోపాల్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి పొన్న మల్లయ్య తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో నిర్వహించిన యూనిట్ ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షుడిగా బీ ప్రకాశ్, కార్యదర్శిగా అజయ్ ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా బీ అరుణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పీ సందీప్, ట్రెజరర్‌గా సతీశ్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీగా హఫీజ్, ఈసీ సభ్యులుగా ప్రవీణ్ కుమార్, ప్రసన్న ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సంద అశోక్ మాట్లాడుతూ గెలుపోటములు సహజమని ఉద్యోగులు రేపటి నుంచి ఐకమత్యంగా ఉంటూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్యదర్శి భూముల రామ్మోహన్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

హాజీపూర్, జనవరి 30 : మండల కేంద్రంలోని జడ్పీటీసీ పుస్కూరి శిల్పాశ్రీనివాస్ రావు నివాసంలో కరీంనగర్ ప్రతిమ దవాఖాన ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ గ్రామీణుల కోసం ఉచితంగా వైద్యం, మందులు అందిస్తున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి ప్రతిమ హాస్పిటల్‌లో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, నాయకులు బొడ్డు శంకర్, దొమ్మటి సత్తయ్య, పూదరి రవి, బొడ్డు భూమయ్య, పరిసర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

మందులను అందజేస్తున్న జడ్పీటీసీ శిల్ప

కుష్ఠువ్యాధి నివారణపై అవగాహన

మందమర్రి రూరల్: మందమర్రి మండలంలోని అందుగులపేట గ్రామాల్లో మంగళవారం కుష్ఠువ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమన్ని నిర్వహించారు. ఎంపీపీ గుర్రం మంగ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి వైద్యాధికారి రమేశ్ హాజరై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాజ్‌కుమార్, జడ్పీటీసీ రవి, డీపీఎంవో శివకుమార్, అధికారులు వెంకటేశ్వర్లు, గంగాధర్, నాందేవ్, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్ బొల్లం మధుసూదన్, ఆశ కార్యకర్త శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ యజమాని హత్య కేసులో నిందితుడి అరెస్ట్

బెల్లంపల్లిరూరల్, జనవరి 30 : బెల్లంపల్లి పట్టణంలోని హోల్‌సేల్ కూరగాయల మార్కెట్ ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం ట్రాక్టర్ యజమాని గజవేని సంపత్ అలియాస్ శ్రీధర్‌ను హత్య చేసి పరారైన నిందితుడు షేక్ ఖాజా మొయినుద్దీన్‌ను మంగళవారం అరెస్ట్ చేసినట్లు బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ ఎన్.దేవయ్య తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్యకు కారణాలను వెల్లడించారు. ట్రాక్టర్ యజమానులైన హన్మాన్‌బస్తీకి చెందిన గజవేని సంపత్ అలియాస్ శ్రీధర్, రాంనగర్‌కు చెందిన షేక్ ఖాజామొయినుద్దీన్ ట్రాక్టర్లతో ఇసుక, ఇటుక, కంకరను తరలిస్తూ ఉపాధి పొందేవారు. ఇటుక ట్రిప్పులకు సంబంధించిన రేట్ల విషయంలో గతంలో ఇద్దరికీ గొడవ జరిగిందని తెలిపారు. గొడవను మనసులో పెట్టుకుని సోమవారం బాబుక్యాంప్‌లోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద గజవేణి సంపత్ ఉన్నట్లు తెలుసుకున్న ఖాజా మొయినుద్దీన్ తెలుసుకున్నాడు. 4 అడుగుల పొడవైన సెంట్రింగ్ కర్రతో వెనుకవైపు నుంచి సంపత్ తలపై కొట్టి చంపాడన్నారు. మృతుడి తమ్ముడు గజవేని శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పరారీలో ఉన్న ఖాజామొయినుద్దీన్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు సీఐ దేవయ్య వెల్లడించారు. ఈ సమావేశంలో ఎస్ఐ రమేశ్, ఏఎస్ఐ తిరుపతి, హెడ్‌కానిస్టేబుల్ రవి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

బెల్లంపల్లిరూరల్, జనవరి 30: బెల్లంపల్లి మండలంలోని మాలగురిజాల గ్రామానికి చెందిన జాడి జగదీశ్ (27) మతి స్థిమితం కోల్పోయి మంగళవారం గ్రామంలోని తన ఇంటి వద్ద గల వేప చెట్టుకు లుంగీతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తాళ్లగురిజాల ఎస్ఐ నరేశ్ తెలిపారు. మృతుడు జగదీశ్ నాలుగేళ్లుగా మతిస్థిమితం కోల్పోయి ఇంటి వద్దనే ఉంటూ గ్రామంలో పిచ్చివాడిగా తిరుగుతున్నాడని తెలిపారు. మతిస్థిమితం కోల్పోయిన జగదీశ్ పలుమార్లు ఉరేసుకొని ఆత్మహత్యాయత్నం చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

జీపీ పాలకవర్గానికి సన్మానం

సన్మాన కార్యక్రమంలో పెద్దపేట జీపీ పాలకవర్గం

దండేపల్లి, జనవరి30: మండలంలోని పెద్దపేట గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని మంగళవారం ఘనంగా సన్మానించారు. పంచాయతీ పాలకవర్గం గడువు ముగుస్తున్న సందర్భంగా జీపీ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీకి వారు చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాడి మాధవి, ఉపసర్పంచ్ బొల్లు రాజ్‌కుమార్, జీపీ కార్యదర్శి మల్లేశ్వరీ, నాయకులు హన్మాండ్లు, బండారి వెంకటరమణ, కోటేశ్, ఇసాకర్, లక్ష్మయ్య, శంకర్, భూమయ్య, బండారి వెంకటేశ్, నర్సయ్య, తదితరులు ఉన్నారు.

చింతపెల్లిలో జీపీ భవనం ప్రారంభం

జీపీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ శ్రీనివాస్

దండేపల్లి, జనవరి 30: దండేపల్లి మండలంలోని చింతపెల్లిలో నూతనంగా నిర్మించిన జీపీ భవనాన్ని మంగళవారం ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అక్కల దేవేంద్ర, ఉపసర్పంచ్ అక్కల తిరుపతి, ఎంపీడీవో మల్లేశ్, తదితరులున్నారు.

జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు సన్మానం

విద్యార్థులు, ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మోటివేషన్ చారిటబుల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు

కాసిపేట, జనవరి 30 : కాసిపేట మండలంలోని ముత్యంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇటీవల డిల్లీలో జాతీయ స్థాయి కళోత్సవాల్లో ప్రతిభ చూపి తెలంగాణ రాష్ట్ర సత్తా చూపిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులకు మోటివేషన్ చారిటబుల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. విద్యార్థులు బిందు ప్రియ, నరేందర్, ప్రోత్సహించి గైడ్ చేసిన హెచ్ఎం వెంకటేశ్వర స్వామి, ఉపాధ్యాయులు బండ శాంకరి, పుష్పల తలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోటివేషన్ చారిటబుల్ వెల్ఫేర్ సొసైటీ ఎగ్జిక్యూటీవ్ సభ్యులు ప్రవీణ్ నాయక్, అర్చన, ఉపాధ్యాయులు జ్యోతి, పల్లె కృష్ణ గోపాల్ రావు, మాధవీలత, విద్యార్థులున్నారు.

గాంధీజీకి ఘన నివాళి

మందమర్రి, జనవరి 30: మహాత్మా గాంధీ వర్ధంతిని సందర్భంగా మందమర్రి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ గద్దె రాజు సిబ్బందితో కలిసి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు ఏ.రాణి, వీ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ ఎండీ జాఫర్ అహ్మద్, వార్డు ఆఫీసర్లు భిక్షపతి, రాజన్న, టీఎంసీ రఘురాం, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బొల్లు శ్యాంబాబు, సిస్టం మేనేజర్ ఏ.శిరీశ్, సిబ్బంది అరుణ, భాను, అవునూరి శంకర్, చిప్పకుర్తి గట్టయ్య తదితరులున్నారు.

మందమర్రి : గాంధీ చిత్ర పటానికి పూలమాల వేస్తున్న కమిషనర్ రాజు

కాసిపేట, జనవరి 30 : పెద్దనపల్లిలో సర్పంచ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల కృష్ణ, మాజీ సర్పంచ్ కామెర శ్రీనివాస్, ఉప సర్పంచ్ తిరుమల్, వార్డు సభ్యులు కొత్త రమేశ్, పంబాల తిరుపతి, మాజీ ఎంపీటీసీ చింతపురి కృష్ణ, నాయకులు శ్రీనివాస్, శ్రీధర్, ఎల్లయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కోటపల్లి, జనవరి 30 : అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా భావనపల్లి పాఠశాల ఆవరణలో హెచ్ఎం బుచ్చన్న ఆధ్వర్యంలో పోరాట వీరులకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పత్తి కొనుగోళ్లు చేపట్టాలి

చెన్నూర్ రూరల్, జనవరి 30 : మంచిర్యాల జిల్లా చెన్నూర్ మార్కెట్ యార్డులో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు చేపట్టాలని రైతులు మంగళవారం ధర్నా చేపట్టారు. మిల్లుల్లో పత్తి నిల్వలు పేరుకుపోయి నందున ప్రభుత్వ ఆదేశాల మేరకు కొనుగోళ్లు నిలిపివేస్తున్నామంటూ టోకెన్స్ ఇవ్వకపోవడంపై రైతులు ఆందోళనకు దిగారు. సమాచారం ఇవ్వకుండా కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు ప్రకటించడంపై వారు అధికారులతో వాదనకు దిగారు. ఇందుకు మార్కెట్ యార్డు సీపీవో ఉదేశా స్పందిస్తూ ఇప్పటి వరకు మార్కెట్ యార్డుకు వచ్చిన వాహనాలకు టోకెన్స్ ఇస్తామని తెలిపారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. పత్తి లోడ్‌తో వచ్చిన వాహనాలను అనుమతించారు. మంగళవారం నుంచి ఆదివారం వరకు సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు మార్కెట్ సెక్రటరీ రామాంజనేయులు తెలిపారు.

జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న రైతులు

సింగరేణి

ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

• బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం గుప్తా

కేకే 5గని పై మాట్లాడుతున్న సేఫ్టీ జీఎం కేహెచ్ఎన్ గుప్తా

మందమర్రి, జనవరి 30: సింగరేణి సంస్థలో ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జీఎం కేహెచ్ఎన్ గుప్తా అన్నారు. సింగరేణి మందమర్రి ఏరియాలోని కేకే-5 గనిపై మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూఫ్ కండీషన్‌తో పాటు సైడ్ ఫిల్లర్లు బాగా లేక పోయినా, ఏవైనా ఇబ్బందులున్నా వెంటనే అధికారులకు తెలుపాలపాలన్నారు. ఈ సమావేశంలో కేకే 1 గ్రూప్ ఏజెంట్ రాందాస్, గని మేనేజర్ భూ శంకరయ్య, రక్షణాధికారి రమేశ్, సంక్షేమ అధికారి కార్తీక్, డిప్యూటీ మేనేజర్ గాండ్ల సంపత్, కంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

మందమర్రి, జనవరి 30: సింగరేణి సంస్థ అభివృద్ధికి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సింగరేణి మందమర్రి జీఎం ఏ మనోహర్ అన్నారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి ఎల్లందు క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన మల్టీ డిపార్ట్‌మెంట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంస్థ అభివృద్ధితో పాటు లక్ష్యాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వచ్చే నెల 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు ఏరియాలోని అన్ని గనులపై మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఎం నాగరాజు, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్, సీఎంవోఏఐ అధ్యక్షుడు రమేశ్, ఏఐటీయూసీ కార్యదర్శి దాగం మల్లేశ్, డీవైసీఎంవో ఉష, డీజీఎం ఐఈడీ రాజన్న, పర్సనల్ మేనేజర్ శ్యామ్‌సుందర్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

శ్రీరాంపూర్ సీఎంవోఏఐ అధ్యక్షుడికి సన్మానం

సంఘం అధ్యక్షుడిని సన్మానిస్తున్న ఐఎన్‌టీయూసీ నాయకులు

శ్రీరాంపూర్, జనవరి 30 : శ్రీరాంపూర్ ఏరియా సీఎంవోఏఐ అధ్యక్షుడిగా ఎన్నికైన ఏరియా క్వాలిటీ మేనేజర్ కే వెంకటేశ్వర్‌రెడ్డిని మంగళవారం తన చాంబర్‌లో ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ నాయకులు కే సురేందర్‌రెడ్డి, అధికారులు డీవైపీఎం